క్లుప్తంగా

ఆర్థిక స్వావలంబన సాధించాలి


ధీశాలి వార్షిక బుక్‌లెట్‌ను విడుదల చేస్తున్న అధికారులు

బొమ్మలరామారం : వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పద్ధతులు అవలంబిస్తూ మహిళ రైతులు ఆర్థిక స్వావలంబన సాధించాలని నాబార్డ్ డీడీఎం ఎం.వినయ్ కుమార్ సూచించారు. బొమ్మలరామారం మండలంలోని ప్యారారంలో గురువారం జరిగిన ధీశాలి మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వార్షికోత్సవం సర్వ సభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ధీశాలి 6వ వార్షిక ప్రగతి బుక్‌లెట్‌ను విడుదల చేశారు. గ్రామీణ మహిళా మండలి అధ్యక్షురాలు దూబల విజయ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో హైదరాబాద్ ఏపీమాస్ కళామణి, మదర్ థెరిస్సా రూరల్ డెవలప్‌మెంట్ ప్రతినిధి రాజు, ఏడీఏ శాంతి నిర్మల, పశువైద్యాధికారి సునీత, ఏఓ దుర్గేశ్వరి, మాజీ ఎంపీపీ సుధీర్‌రెడ్డి, ధీశాలి సీఈఓ హరిలాల్, డైరెక్టర్లు సుజాత, ఈశ్వరమ్మ, చంద్రకళ, అండాలు, వరలక్ష్మి, పార్వతి, అనురాధ, నాగలక్ష్మి, పద్మ, రజిత, మౌనిక, చంద్రమ్మ పాల్గొన్నారు.

ప్రాథమిక హక్కులు, విధులపై అవగాహన ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు జూనియర్ సివిల్ జడ్జి కవిత

భువనగిరి : ప్రాథమిక హక్కులు, విధులపై అవగాహన ఉండాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి కవిత అన్నారు. ప్రపంచ బదిరుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఎస్టీ బాలికల పాఠశాలలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్, రెడ్ క్రాస్ సొసైటీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో స్వచ్ఛతా వారోత్సవాల్లో భాగంగా పిచ్చి చెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నాగిరెడ్డి, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరినాథ్, రెడ్ క్రాస్ సొసైటి వైస్ చైర్మన్ బాలాజీ, ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, సానటరీ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్, రెడ్‌క్రాస్ సొసైటి సభ్యులు ఉపేందర్, న్యాయవాది రాజిరెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ కార్డులు ఇవ్వాలి

భువనగిరి క్రైమ్ : బార్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్న న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బబ్బూరి హరినాథ్, ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకటేశ్ రెడ్డి అన్నారు. భువనగిరి కోర్టు ఆవరణలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్ట్ కార్డులు రాసి పంపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కలకుంట్ల జయ, మట్ట వెంకటేశ్వర్లు, ఎండీ మిహాల్, పిడుగు ఐలయ్య, ఆకుల మల్లేశ్, నరేష్, విద్యాసాగర్, రాజశేఖర్, లింగయ్య, ముద్దసాని చంద్రశేఖర్ రెడ్డి, ఐలయ్య, ప్రభాకర్, కె.కిషన్, కిరణ్ పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి

రాజాపేట : మండలంలోని బేగంపేట వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనుల్లో నాణ్యత పాటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. గురువారం బ్రిడ్జి నిర్మాణ పనులను పలువురు సీపీఐ నాయకులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, నాయకులు చెడిదీపు రామస్వామి, మూల పోచయ్య పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేయాలి

రామన్నపేట : విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని మునిపంపుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు డి.స్వామి అన్నారు. పల్లివాడ యూపీఎస్‌లో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను, ఇటీవల పాఠశాలకు బదిలీపై వచ్చిన టీచర్లను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి ఉపాధ్యాయులు మగంమ్మ, లక్ష్మీ, శిరీష, కాశీరాం నిర్మల, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను గురువారం ఆ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ మచ్చ శ్రీనివాస్ గౌడ్, రంగా రామాగౌడ్, రాగుల బల్‌రామ్, గొడుగు చంద్రమౌళి, భూపతి శ్రీనివాసరావు, గుల్లని మహేష్, తిప్పారం భాను ప్రకాష్, సుధాకర్ రెడ్డి, నర్సింహ, అమరేందర్, రాజు పాల్గొన్నారు.

ఎంఈఓకు..

మోత్కూరు : నూతన ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్‌రెడ్డిని గురువారం ఏఐఎస్ఎఫ్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతికుమార్, నాయకులుచందు, వంశీ, వినయ్ పాల్గొన్నారు.

వీరనారి ఐలమ్మకు ఘన నివాళి

జిల్లా వ్యాప్తంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి అని కొనియాడారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


బీబీనగర్ : చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు


భువనగిరి : చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


భువనగిరిటౌన్ : చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్


బొమ్మలరామారం : చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దారు శ్రీనివాసరావు


ఆత్మకూరు(ఎం) : చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


రామన్నపేట : నీర్నెములలో..


రాజాపేట : చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


ఆలేరురూరల్ : చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


వలిగొండ: చాకలిఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి


మోటకొండూరు : చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


యాదగిరిగుట్ట తహసీల్దార్ కార్యాలయంలో..


గుండాల : తహసీల్దార్ కార్యాలయంలో..


సంస్థాన్ నారాయణపురంలో ..


చౌటుప్పల్‌రూరల్ : ఎంపీడీఓ కార్యాలయంలో..


మోత్కూరు : చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కవిత


భూదాన్‌పోచంపల్లి : చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, నాయకులు


యాదగిరిగుట్ట : చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు


చౌటుప్పల్ : మున్సిపల్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, తదితరులు

బాధ్యతల స్వీకరణ

చౌటుప్పల్ : మండల విద్యాధికారిగా ఎలికట్టె గురువారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనను పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌పీలు ఎం.భాస్కర్, బి.రామచంద్రు, సీఆర్‌పీలు పద్మజ, లక్ష్మిపతి, విజయలక్ష్మి, వినోద, రాజేశ్వరి, ఎంఐఎస్ కో–ఆర్డీనేటర్ కిశోర్, డీఈఓపీ పి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని పాముకుంటు ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడు చందా రమేష్ గురువారం ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆయనను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు దుడుకు జానయ్య, టి వీరభద్రం, పులుగుల రాజు, తమ్మలి శ్రీహరి, నెమిల భరత్‌కుమార్, సత్యానంద్, కటకం లక్ష్మణ్, బోళ్ల మోహన్ కుమార్, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో గెజిటెడ్ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న ఎర్ర లక్ష్మి గురువారం ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జ్ ఎంఈఓగా విధులు నిర్వహించిన జి. కృష్ణ మేడ్చల్ జిల్లా దుండిగల్ దండిమైసమ్మ మండలానికి బదిలీపై వెళ్లారు.

28న పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

చౌటుప్పల్ : పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అధ్యక్షతన ఈ నెల 28న పీఏసీఎస్ సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ సీఈఓ ఎరుకల రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, సంఘ సభ్యులు, రైతులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

అడ్డగూడూరు : ఈ నెల 28న పీఏసీఎస్ సర్వసభ్య సమావేశాన్ని చైర్మన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ సీఈఓ వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం సభ్యులు, రైతులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు.

పత్తి, వరి చేల పరిశీలన


కూనూరులో వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు

భువనగిరి రూరల్ : మండలంలోని జమ్మాపురం, కూనూరు, చీమలకొండూర్, వీరవెల్లి, బండ సోమారం గ్రామాల్లోని వరి, పత్తి చేలను గురువారం ఏరువాక కేంద్రం, వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ పరిశీలించారు. కార్యక్రమంలో భువనగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటేశ్వర్లు, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ బి.అనీల్ కుమార్, ప్రధాన శాస్త్రవేత్త కె.మమత, డాక్టర్ లింగయ్య, చంద్రశేఖర్, రాములమ్మ, ఏఓమల్లేశ్, ఏఈఓలు లావణ్య, సతీష్, సంధ్య పాల్గొన్నారు.

నీటి సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలి

భూదాన్‌పోచంపల్లి : నీటి సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ లలిత అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ మంచినీటి సహాయకులకు ఏర్పాటు చేసిన నాలుగు రోజుల శిక్షణా శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ట్యాంకులు, పైప్‌లైన్, గేట్ వాల్వ్, రిపేర్లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వై. కృష్ణయ్య, భువనగిరి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కరుణాకర్, గ్రిడ్ ఈఈ లక్ష్మీనారాయణ, డీఈఈ దీన్‌దయాల్, ఏఈఈలు సాయినాథ్‌రెడ్డి, శ్వేత, మిషన్ భగీరథ హెల్పర్లు పాల్గొన్నారు.

దివీస్ సేవలు అభినందనీయం

వలిగొండ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దివీస్ పరిశ్రమ అందిస్తున్న సేవలు అభినందనీయమని మాజీ సర్పంచ్ గూడూరు శివశాంత్ రెడ్డి అన్నారు. దివీస్ పరిశ్రమ సహకారంతో చేపట్టిన మండలంలోని గొల్లెపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రహరీ నిర్మాణ ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి అండాలు, ఉపాధ్యాయులు, దివీస్ ప్రతినిధులు సాయికృష్ణ, యాదయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల నిర్వహణ ధార్మిక సంఘాలకు అప్పగించాలి

చౌటుప్పల్ :ఆలయాల నిర్వహణ ధార్మిక సంఘాలకు అప్పగించాలని హిందూ ఐఖ్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. తిరుపతి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మన్నె ప్రతాప్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, గరిశె శేఖర్, చినుకని మల్లేష్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కట్ట కృష్ణ, ఎస్.రవి, స్వామి, విష్ణుకాంత్, గౌతమ్, వినయ్, కార్తీక్, నరేష్ పాల్గొన్నారు.

టిప్పర్‌ను ఢీకొట్టిన డీసీఎం

● డీసీఎం డ్రైవర్‌కు స్వల్ప గాయాలు

చౌటుప్పల్ రూరల్: రోడ్డు క్రాస్ చేస్తున్న టిప్పర్‌ను డీసీఎం ఢీకొట్టింది. ఈ ఘటన చౌటుప్పల్ మండలంలోని ధర్మోజిగూడెం గ్రామ స్టేజీ వద్ద గురువారం సాయంత్రం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మోజిగూడెం గ్రామం నుంచి నుంచి వచ్చిన టిప్పర్ హైదరాబాద్ వైపు వెళ్లడానికి టిప్పర్ హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిని క్రాస్ చేస్తుండగా హైదరాబాద్ నుంచి మిర్యాలగూడ వైపు వెళ్తున్న డీసీఎం వేగంగా వచ్చి టిప్పర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ నాగరాజు(27) కు ఎడమ చేయి విరిగింది. గాయపడిన డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం పోలీసులు చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు.

బీబీనగర్ పెద్ద చెరువు సుందరీకరణకు కృషి

● ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

బీబీనగర్: బీబీనగర్ పెద్ద చెరువు సుందరీకరణకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం ఇరిగేషన్ అధికారులతో కలిసి పెద్ద చెరువు కట్టను ఆయన పరిశీలించారు. చెరువు కట్టకు మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. త్వరలో హెచ్ఎండీఏ నిధులతో చెరువు కట్ట సుందరీకరణ పనులు చేపట్టి మినీ ట్యాంక్ బండ్‌గా మారుస్తానన్నారు. అనంతరం రాఘవాపురం గ్రామ పరిధిలోని బునాదిగాని కాల్వలో కొనసాగుతున్న గుర్రపు డెక్క ఆకు తొలగింపు పనులను పరిశీలించారు . భట్టుగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో కొనసాగుతున్న మండల స్థాయి క్రీడాపోటీలను తిలకించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, పింగళిరెడ్డి, రామాంజనేయులుగౌడ్, మల్లగారి శ్రీనివాస్, గోళి నరేంధర్‌రెడ్డి, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, సత్తిరెడ్డి, బాల్‌రెడ్డి, అచ్చయ్యగౌడ్, నిఖిల్‌రెడ్డి,


బునాదిగాని కాల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

నివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

భువనగిరి రూరల్ : మండలంలోని వడపర్తి గ్రామానికి చెందిన వెంకటేష్‌కు మంజూరైన రూ.2.50లక్షల ఎల్‌ఓసీ గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో వడపర్తి మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, జిన్నా సత్తయ్య, బాబురావు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



ఆలేరురూరల్ : మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు, ఎన్‌సీసీ విద్యార్థులు

భువనగిరిటౌన్ : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. వన మహోత్సవంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో గురువారం మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బుర్ర రాజేష్, సుమా వెంకటేశ్వర్లు, షాదీఖానా చైర్మన్ ఏజాజ్, బట్టు మహేందర్, ఎండీ మజహార్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఆలేరు జెడ్పీ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు రావుల సత్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రలోని పాఠశాల ఆవరణలో ఎన్‌సీసీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్, పి.నరేంద్రస్వామి, సైదులు, పూల నగయ్య, హేమలత, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చేనేత సహకార సంఘం బలోపేతమే లక్ష్యం



మాట్లాడుతున్న గర్దాసు బాలయ్య

భువనగిరిటౌన్ : చేనేత సహకారం సంఘం బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సహకార సంఘం చైర్మన్ గర్దాసు బాలయ్య అన్నారు. భువనగిరి చేనేత సహకారం సంఘం 71వ వార్షిక, 64వ మహాసభ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి కర్ణకార్, బడుగు సత్యనారాయణ, శ్రీనివాస్ ఉన్నారు.

సంఘంలో సభ్యత్వం ఇవ్వాలని ధర్నా

చేనేత సహకార సంఘంలో సభ్యత్వం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పలువురు చేనేత కార్మికులు సమావేశంలో నిరసన తెలిపారు. అనంతరం భువనగిరి చేనేత పారిశ్రామిక సహకార సంఘం ఎదుట చేనేత కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చేనేత కార్మిక నాయకులు ఎమ్మెల్యే చెప్పిన సభ్యత్వాలు ఇవ్వడం లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు భిక్షపతి, పద్మశాలీ సంఘం పట్టణ కమిటీ అధ్యక్షుడు బింగి భిక్షపతి, అంజనేయులు, శంకర్, ప్రభాకర్, రమేష్, నర్సింహ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

బీబీనగర్: మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన రేషన్ డీలర్ బస్వయ్య సతీమణి మణెమ్మ ఇటీవల మృతి చెందింది. జిల్లా రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 50వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఎలగల రాజయ్య, సుర్వి వెంకటేష్‌గౌడ్, ఉమాదర్శన్‌రెడ్డి, సంజీవరావు, మహేష్, డీలర్లు అరుణ, రమేష్, ఉమారాణి, వసంత, బాలమణి, అనురాధ, బాలునాయక్, పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం):మండల కేంద్రానికి చెందిన బూడిద రవి గౌడ్(35) ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి బ్యాంక్ కాలనీ వాసులు గురువారం రూ. 46,500 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బొబ్బల అంజిరెడ్డి, అయిలయ్య, పంజాల రామకృష్ణ, గుండెగాని సత్తయ్య, సంతోష్ పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలు ధరించాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రతి శనివారం చేనేత వస్త్రాలు ధరించాలని పోచంపల్లి అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేశ్ అన్నారు. గురువారం బ్యాంకు సిబ్బందికి పోచంపల్లి ఇక్కత్ వస్త్రాల క్లాత్‌ను అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ సీత శ్రీనివాస్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు ఏలే హరిశంకర్, సూరెపల్లి రమేశ్, రాపోలు వేణు, కొండమడుగు ఎల్లస్వామి, గుండు కావ్య, కర్నాటి భార్గవి, మేనేజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

చౌటుప్పల్ : పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఆర్పీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వీధుల్లో చెత్త వేయకుండా మహిళలను చైతన్యం చేసే బాధ్యత ఆర్పీలదేనన్నారు. అనంతరం మున్సిపల్ సిబ్బందితో కలిసి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సుమన్‌కళ్యాణ్, కౌన్సిలర్లు బండమీది మల్లేష్, కొయ్యడ సైదులు, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కాంశెట్టి శైలజభాస్కర్, రామాలయం చైర్మన్ బొబ్బిళ్ల మురళి, మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, టీఎంసీ కవిత, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


చౌటుప్పల్ : మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

భువనగిరిటౌన్ : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆటల పోటీలు, పాటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు, హెల్త్‌అసిస్టెంట్ రజిత పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో గురువారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్నిఇ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ జగన్ , గ్రామ కార్యదర్శి శ్రీను, చంద్రకాంత్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ

యాదగిరిగుట్ట: పట్టణంలోని అఖిల భారత పద్మశాలీ అన్నదాన సత్ర భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించనున్నట్లు ఆ సంఘం కార్య నిర్వాహక అధ్యక్షుడు ధీకొండ జోగయ్య, కోశాధికారి బడుగు మల్లేశం, ప్రధాన కార్యదర్శి చిక్క దేవదాసు, రచ్చ శ్రీనివాస్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ధర్నాను జయప్రదం చేయాలి

వలిగొండ : సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ తుర్కపల్లి సురేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో హమాలీ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు హమాలీ కార్మికులు, సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో శ్రమదానం

రామన్నపేట : మండలకేంద్రంలోని పద్మశాలీ కాలనీలో గురువారం సీపీఎం ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. కాలనీలోని మంచినీటి బోరు చుట్టూ పెరిగిన కంపచెట్లు, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కందుల హనుమంతు, గాదె నరేందర్ , నాయకులు మునుకుంట్ల లెనిన్, అప్పం లింగస్వామి, గొరిగె సోములు, గంజి అశోక్, పల్లె సత్యం, బావండ్లపల్లి బాలరాజు, కుందూరు వెంకటేశ్వర్లు, అప్పం సంతోష్ పాల్గొన్నారు.

పోషణ మాసోత్సవం

గుండాల : మండలంలోని గంగాపురం గ్రామ అంగన్‌వాడీ సెంటర్‌లో గురువారం పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీమ్‌భేగం , అంగన్‌వాడీ టీచర్ యాదలక్ష్మి, గర్భిణులు , బాలింతలు పాల్గొన్నారు.

ఏబీవీపీ మండల కమిటీ ఎన్నిక

మోత్కూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఏబీవీపీ మోత్కూరు పట్టణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏబీవీపీ మోత్కూరు పట్టణ నూతన కార్యదర్శిగా నూనెముంతల సాయి హర్షిత్, సంయుక్త కార్యదర్శిగా వినాయక్, సంజయ్, ఉపాధ్యక్షుడిగా కదారి శివశంకర్, అంచిత కార్యవర్గ సభ్యులుగా సాయి గణేష్, వరుణ్, శ్రవణ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఏబీవీపీ కన్వీనర్ సుర్వి మణికంఠ , పలువురు ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల కమిటీ..

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో పీఆర్‌టీయూ మండల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మజ్జిగ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా జెట్ట రవీందర్, అసోసియేట్ అధ్యక్షుడిగా జి. వెంకన్న, మహిళా ఉపాధ్యక్షురాలిగా రామంజమ్మ, కార్యదర్శిగా జి. సైదులు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకటయ్య, జిల్లా గౌరవాధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ సభ్యులు కొత్త మహదేవరెడ్డి, టి. గోపాల్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, యాస పద్మారెడ్డి పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

భువనగిరిటౌన్ : భూదాన్‌పోచంపల్లి మండలం భీమనపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్య తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాసాని మహేందర్ డిమాండ్ చేశారు. గురువారం భువనగిరిలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో గంధమల్ల లింగస్వామి, బట్టు రామచంద్రయ్య, బర్రె నాగేష్,బండారు జహంగీర్, సిలువేరు మహేందర్, కేతావత్ రవి నాయక్, రాంపల్లి నర్సింగ్ రావు, బర్రె రామకృష్ణ ,శివ, ప్రశాంత్ పాల్గొన్నారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

ఆలేరురూరల్: తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలయ్యాయి. ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన గీత కార్మికుడు మాటూరి నాగరాజు రోజుమాదిరిగా గురువారం కూడా కల్లు గీసేందుకు గ్రామ శివారులో తాటిచెట్టు ఎక్కుతుండగా.. ప్రమాదవశాత్తు మోకుజారి కింద పడిపోయాడు. తీవ్రం గాయపడిన అతడిని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్లారు.